దైవోపహతుడు

....శ్రీ పుట్టి శ్రీనివాసులు

చెబితి కొడుక్కి పెళ్లిచెయ్యాలని పట్టుదలతో సంబంధాలకోసం తిరుగుతున్నా పెళ్ళిచెయ్యలేకపోతున్న వెంకయ్య జీవితంలో ఒకనాడు ఒక విచిత్ర సంఘటన జరిగింది.

ఆరోజు పొద్దున్నే లేచి స్నానం, దైవప్రార్థన ముగించి తెల్లవారేసరికల్లా వెంకయ్య కోడలికోసం బయలుదేరాడు. ఎక్కడైనాసరే యివ్వాళ్ళ సంబంధం కుదుర్చుకొని యింటికి తిరిగి రావలెనను కొన్నాడు. మంచిదని భార్యను యెదురు రమ్మన్నాడు. తోటి గుమాస్తా సుబ్బారాయుడు చెప్పిన సంబంధం దృష్టిలోపెట్టుకొని బయలుదేరాడు. ఇల్లుదాటి కొంత దూర మొచ్చేటప్పటికి "బావగారూ" అన్నకేక విని వెనుదిరిగి జూచాడు.

"నేనుబావా, రామయ్యను, గుర్తించలేదా! ఆ...యెట్లా గుర్తిస్తావులే! చాలాకాలమైందిగామాచి" అన్నాడు ఆవచ్చినవ్యక్తి.

మాసిన గెడ్డం, నెరసిన జుట్టు, ముడుతలుపడిన మొఖం, మాసిన గుడ్డలు చూచి ఇదేందీ చేసుం యితని కనుకొని "నువు రావూరి వాడివిగదూ, రత్తయ్య బావమరిదివి గదూ" అని అన్నాడు.

"అవును రత్తయ్య బావమరిదినే. మరచిపోయ్యావే. నీ ఉద్యోగం అది యేమోగాని తస్సదియ్య మావూరిప్పుడన్నా వచ్చి మా సంగతి విచారించావా!"

"ఎక్కడ బావా ఉద్యోగమనిపేరుగాని గోచికా గుడ్డకా. రావాలని ఉంటుంది కాని యేంచేస్తాం తీరిలేగా!"

"యేమిటోబావా! నీగోడవేదో నీది గాని మా సోదేదో ఎట్టించుకోవుగదా! కొన్నాళ్ళు తపసు చెయ్యంగా చెయ్యంగ ఆ పరాత్పరుడన్నా సంతసించి దర్శన మిస్తాడేమోగాని నీ దర్శనంకావటంమాత్రంఅరుదుగదా."

"రామయ్యబావ మనిషివే మీ మారలేదన్నమాట. నువ్వు వచ్చిం దెప్పుడు నేను కనుపించం దెప్పుడు. యెప్పుడూ రావటం? యిదే రావటమా. అంతా కులాసా? యింటి కెళ్ళొస్తురా."

"ఇంతదూర మొచ్చి యింటికి రాకుండవెళ్తానా. పనిమీదేవచ్చాలే."

ఇద్దరు గలసి యింటి కెళ్ళారు.

"యేమేవు ... నిన్నే. మీ రామయ్యన్న వచ్చాడు. కూర్చో బావా! కూర్చో ఆ కుర్చీలో."

రాధమ్మవచ్చి కొత్త వ్యక్తివైపు వింతగా జూస్తుంది.

"తెల్లమొఖమా రత్తయబావమరిది రామయ్య గదటే"

"ఓహో గుర్తుకొచ్చింది. అయినా చూచిచాలకాలమాయె. యెప్పుడన్నా రావడం పోవడం అంటూ ఉంటేనా. యే మన్నయ్యా పిల్లలెంత మంది? అందులో ఆడపిల్ల లెంతమంది? వదిన బాగుందా? కాస్త గడుకోక్కో, కాఫీ త్రాగి తీరిగ్గా మాట్లాడుకో వచ్చు."

రామయ్య కాళ్లు కడుక్కొన్న తరువాత ఇద్దరూ కాఫీత్రాగి కూర్చుంటారు.

"పిల్లలెంతమందని అడిగావుగదూ తల్లీ. అంతా...అంటే పుట్టిన యిద్దరు ఆడపిల్లలేనమ్మా. వాళ్ళ పెళ్లిళ్లు చెయ్యలేకనే చస్తున్నాను"

"దానికేమిలే బావా యేదో కాస్తో కూస్తో యిస్తేసరి వాళ్ళే దొరుకుతారు అల్లుళ్ళు"

నీకేమి తెలుస్తవి మా కష్టాలు బావా! యెంతచెడ్డా మొగపిల్లల తండ్రివి, అదృష్టవంతుడివి."

"బావా! నాకష్టం నాది. మొగపిల్లల్లేముందంటారు. వాళ్ళ చదువు సంధ్యల సంగతి మీకేమి తెలుస్తాయి. వాళ్ళ చదువు కెంతవుతుందో తెలుసా?"

"మాఅన్నయ్య కేమీ తెలియనట్లు మాట్లాడకండి"

"అననియ్యమ్మా అననియి. ఆడపిల్లలవాళ్ళం పడక తప్పుతుందా."

"సరే యింతకు మీరూ యేదన్నా కోర్టుపనిమీదగాని వచ్చేరా లేక వేరే యేదన్నా పనిఉందా."

"కోర్టుపని యేమీలేదు బావా. అంతా ఆడపిల్లలు కావటాన నా తల ప్రాణం తోకకొస్తాంది. యెన్ని పాపాలు జేశానో ఈ జన్మలో ఆడపిల్లల తండ్రినయ్యాను."

"ఆడపిల్లల బాధ అంటున్నావేమిటన్నయ్యా, ఆడపిల్లలు యింటికి లక్ష్మిలాంటి వాళ్లు."

"యేమి లక్ష్మిలాంటివాళ్లో, ఉన్న భూలక్ష్మి ధనలక్ష్మిలనుయిస్తామన్నా ఈలక్ష్మిలను చేపట్టేవాళ్లు కన్పించటం లేదు."

"అదేమిటి బావా, నీకు యింత వేళంలో అల్లుళ్ళే దొరకలేదా"

"నువ్వూ అన్నావ్ ఈమాట. లోకువయ్యాం. యేం జేస్తాం. దొరక్కోకుయ్యా దొరకుతారు. కాని తలవుంటే తోకవుండదు, తోకవుంటే తలవుండదు, తలతోకావుంటే కొండమీద ఉంటారు."

"అలాగంటానేమిటన్నయ్యా లెలా తోకా అని"

"అదేనమ్మా కాస్త చదువుంటే యిల్లువాకిలి వుండవు. ఇల్లు వాకిలి వుంటే చదువుశూన్యం. ఇన్ని ఉన్నా నాకు నచ్చదు. నాకు నచ్చినవాడు యింట్లో వాళ్ళకి నచ్చదు, వాళ్ళకి నచ్చినవాడు నాకు నచ్చదు, అందరికి నచ్చినవాడు మా తాహతుకు మించి అడుగుతాడు. లేనిపోని గొంతెమ్మ కోరికలన్ని కోరతారు. పిల్ల చదువుకుందా అంటారు. సంగీతి మొచ్చా అంటారు. తీరా పెద్దగా చదువుకుంటే తోకముడుచుకుంటారు యెంత చదువుకొన్నవాళ్లైనా. యేమిచెయ్యాలో తోచటంలేదమ్మా. 'కాలికి బలపం కట్టుకు తిరుగుతున్నా, దరిదాపూ కనిపించటంలేదు యిప్పుడే యేగో కాస్త..."

"యేమిటిబావా యిప్పుడే అంటున్నావు. యిప్పుడేదన్నా సంబంధం కుదిరిందా?"

"ఆ యిప్పుడే యిక్కడే సంబంధముంది. మీరు అంగీకరిస్తే అవుతుంది."

"మే మంగీకరిస్తే కుదురుతుందా."

"అవునమ్మా.అవును. కుదురుతుంది. అడిగిన దానికి సూటిగా జవాబుచెప్పు బావా. ఆడపిల్లల తండ్రిని గాబట్టి యెదుటబడి అడుగవలసి వచ్చింది మీ అబ్బాయికే యివ్వాలని వచ్చాను. 'చల్లకొచ్చి ముంత దాచటమెందుకు'."

"ఆ ... మా అబ్బాయి కా! నిజంగా!"

"అవును మీ అబ్బాయికేనమ్మా"

"పరాచకాలు ఆడుతున్నారేమో బావగారు."

"మీ సాంప్రదాయం తెలిసిందే గదా. మీ అబ్బాయి గుణగణాలువిని యీ నిశ్చయాని కొచ్చాము. మీ చెల్లెలు యెంతో బలవంతం చేసింది, ఈ రోజు కీరోజు ఉన్నపళాన మీ సంబంధం కుదుర్చుకు రమ్మని పంపింది ... యేదో దూరపు బంధువు. కాదనకండి బావా, ఆశపడి వచ్చాను"

"అది కాదన్నయ్యా పిల్ల..."

"పిల్ల నచ్చుతుందమ్మా. ఆ భయ మేమీ అక్కర్లేదు"

"కాదన్నయ్యా పిల్లవాడు .."

"పిల్లవాడికిగూడ నచ్చుతుందమ్మా ఆలోచించే పనిలేదు"

"పిల్లకి పిల్లవాడు నచ్చాలా అంటాను"

"నచ్చకేమిలే అమ్మా"

"పిల్లవాడు మరి..."

"పిల్లవాడు మీ మాట కాదంటాడా. అయినా యెద్దు నడిగి గంతగడతామా."

"కాని ఈ రోజుల్లో"

"రోజులు మారినయి. పిల్లవాడు చూడా లంటావు. సరే రేపు వచ్చే లక్ష్మివారం దశమి మంచిది. ఆ రోజు బయలుదేరిరండి. స్టేషనుకు బండి పంపుతాను"

"అయితే యింతకు అసలు సంగతి చెప్పారుగాదు బావగారు"

"యేమిటది బావా"

"నా నోటి మీదగా చెప్పించాలని బావగారికి సరదా గాబోలు."

"బావగారు యేదో డొంక తిరుగుడుగా మాట్లాడుతున్నారు. కాస్త దయతో యేదో అసలుసంగతి చెప్పండి."

"బావగారేదో నాటక ఫక్కీలో మాట్లాడుతున్నారు. అసలు సంగతి మీకు తెలియిందిగాదు. యేరా మొగపిల్లలతండ్రులంతా కాస్తుసిరోరా కోసం అడుగుతారే అదే...పట్నం"

"బయట బడ్డావు. కట్నంయిందు కివ్వనయ్యా. ఉన్నదివాళ్లిదేగా! ఆ పేచిలేమి ఉండవులే"

"ఆ అడుగో అబ్బాయి గూడ వచ్చాడు, వాడుగూడ వింటాడు యింతేని అంటే."

రాధమ్మ మాధవరావును కూర్చోమని సైగజేస్తుంది.

"మీరు కాస్త లోపలికిరండి."

రాధమ్మ,వెంకయ్యలోపలికెళ్తారు. మాధవరావు రామయ్య అక్కడే కూర్చొని ఉంటారు.

"కట్నాలు గిట్నాలు అడుగుతా రంటుకు నవాళ్ళకి చదువులేదని చెప్పుకు వెళ్తే అన్నివ్వకు. యికన్నీ మాని రేపేవస్తా నని చెప్పండి."

"సరేలేవే యెంతేస్తాం ఖర్చం."

వరండాలో—

"యేం అబ్బాయి, యేమి చదువుకున్నావు? ఏం ఉద్యోగము చెయ్యాలని ఉంది."

"బి. ఏ. ప్యాసయ్యాడు బావా. కలెక్టరాఫీసులో గుమాస్తా. యింటికి నచ్చినవాడుగా కన్పిస్తాడు"

"ఆహా నచ్చకపోవటమేమిటి"

"సరికి ఆలస్యమెందుకు? రేపే వస్తాము సురిమీరు"

"పట్నం సంగతి చెప్పకుంటారు. ఘటికుడవే నయ్యా. వున్న నాలుగు యరకాలలో చెరిసగం"

"అదిగాదు బావా."

"అదిలేదు యిదిలేదు. అంతకంటె దిమ్మడి యివ్వలేను. అయినవాణ్ణని పోనివ్వకు నాచెవులిం కా మెలిపెట్టేట్టున్నావే"

"నేనడిగేది భోజనానికి లేవనని"

"వద్దు వద్దు. 'గతికితే అతికిరంటారు'. మీరు తెప్పకరాండి. నేను వెళ్తాను"

"యిప్పుడెక్కడికన్నయ్యా"

"హోటల్లో భోజనంచేసి యింటికెళ్తాలే మ్మ."

"సరే మీ ఇష్టం. మేము రేపే వస్తాము."

రామయ్య గేటుదాకా వస్తాడు. యింతలోనే ముగ్గురు వ్యక్తులు ఎదురు వస్తారు. వాళ్ళ జూచి ఇంట్లోకెళ్ళి దాగుకొంటాడు. వెంకయ్య కు రాధమ్మకు యిదేమి అర్థంగాదు.

"యేమిటండయిదీ? యెవరుమీరు. యెందుకొచ్చారు? ఆయన అలా భయపడుతున్నా రందుకు?" అని అడిగింది రాధమ్మ.

"మీయింట్లో ఉన్నాయన పిచ్చాసుపత్రినుండి పారిపొయ్యి వచ్చాడు" అన్నాడు అందులో ఒకాయన. అతను అక్కడి కాంపౌండరు.

నాకేమీ తెలియదండి. అయన రామయ్యని, మాబావ. రావూరు వారిది. యిప్పటివరకు మాతోనే మాట్లాడుతున్నారు. ఆయనకేమీ పిచ్చిలేదే. మాతో వాళ్ళ కూతుళ్ళ పెళ్ళి విషయాలని మాట్లాడారు." అన్నాడు వెంకయ్య.

"అవునండి. వారిది రావూరే. పేరు గూడ రామయ్యే. పాపం ఆ పెళ్ళి విషయాలను గురించే వారు పిచ్చివాడయ్యారు" అన్నాడు కాంపౌండరు.

"అదెట్లానండి. బోధపడటంలేదు" అన్నది రాధమ్మ.

"పిల్లల పెళ్ళికని విదారు సంవత్సరాలనుండి తిరుగుతున్నా అప్పులబాధ వల్ల కట్నాలు యివ్వలేక పెళ్ళిచెయ్యలేకపొయ్యాడట. ఆస్తి అంతా అప్పుల పాలైపోయినదట. పాపం ఆ పిల్లలు అన్నెం పున్నెం యెరుగకపోయినా వాళ్ళపూర్వజన్మలో వాళ్ళు లేనిపోని అపవాను వేశారుట. వాళ్లు ఆ అవమానం భరించలేక ఆత్మహత్యా చేసుకొన్నారట. అప్పటినుండి మనసుచెడి పిచ్చివాడై యీ విధంగా తిరుగుతుంటే కొంతమంది తీసుకొచ్చి మా ఆసుపత్రిలో జేర్చారు. అది ఆ అభాగ్యుడి కథ. ఉదయం ఎట్లా తప్పించుకొన్నాడో తప్పించుకొని వచ్చాడు" అన్నాడు కాంపౌండరు.

రామయ్య రెండు చేతులుగట్టి తీసుకెళ్తుంటే చెవిటి కొడుక్కి పెళ్లవుతుందనా అని ఆశపడ్డ దంపతులు నిరాశతో కన్నీళ్లతో కూలిపొయ్యారు.

రామయ్యను తీసుకెళ్తుంటే లోకమంతా పాపం 'పిచ్చివాడు' అని పెదవి విరిచింది.

[ఆంధ్ర విశ్వవిద్యాలయం లాయర్ విద్యార్థులు జరిపిన కథానికల పోటీలో ప్రథమ బహుమతి నందినదీ కథానిక]

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్సువారి 'చెంచులక్ష్మి' తెలుగు చిత్రంలో అంజలీదేవి

కరుణకోసం

కరుణా! కరుణా!! కరుణా!!!
కరుణకోసం కంఠాలు రాపడుతున్నాయి!
కరుణకోసం ఎరుగులు సాగుతున్నాయి!
కరుణకోసం అస్థిపంజరాలు
కదలిపోతున్నాయి! కదలిపోతున్నాయి!
నేనూ కదలిపోతున్నాను—
కరుణ నన్వేషిస్తూ
కరుణకోసం తపిస్తూ
క్షణక్షణమూ కదలిపోతున్నాను!

ఉభయ సంధ్యారాగాల
మేలిముసుగుచెఱగు సొగసుగా సవరించుకొంటూ
అనంతాంబరంలో అప్సరో విలాసినిలా
ఆహ్వానిస్తోంది కరుణ!

పూలదారులన్నీ గేలిచేసింది!
మలయ పవనాధ్వాలు తొలగి పయనించింది!
అలల తళుకులూ అవధులూ అతిక్రమించింది!
శిలలమీదుగా – మలల ప్రక్కగా
తెలిరెక్క-లు పఱచిన పక్షిలా స్వేచ్ఛగా
వినీల విశాల విహాయసంలో
చిఱునవ్వుల కిలకిలారావంతో
తరలి పోయిందికరుణ!
ఎగిరిపోయింది కరుణ!
కిలకిల లింకా నాచెవుల్లో
గింగుర మంటున్నాయి—
లోకంలో గులాబీలన్నీ
ఆ కరుణకోసం వాడిపోతున్నాయి!
లోకంలో కోకిలలన్నీ
ఆ కరుణకోసం కమ్మదనం పోయి
వాపోతున్నాయి—
లోకుల గుండెలన్నీ
ఆ కరుణకోసం కలవరిస్తున్నాయి!
కలత పడుతున్నాయి! .. చివరికి
గులాబీల ముళ్ళు గులాబీలకే
గ్రుచ్చుకున్నాయి!
కోకిల కంఠ స్వరాలలో
కాక స్వరాలు మిగిలి
కోకిలలకే రోత పుట్టించాయి!!
లోకుల గుండెల్లో దావాగ్నులు రగిలి
లోకాన్నే దహిస్తున్నాయి!!
కరుణ ఎప్పుడో తెరలిపోయింది—
కన్నీరెప్పుడో ఇంకిపోయింది—
కరుణ మరలిరానని
మరీ తరలిపోయింది—
కరుణా! కరుణా!! కరుణా!!!
చంద్రాలోకం చేసే
సౌందర్యోపాసకులంతా
జీవచ్ఛవాల రోదనవిని
చావు జయించాలంటున్నారు!
చావు జయించా లంటున్నారు!!
లేవు లేవంటూనే
నిప్పెపాలు పెల్లగించి వినియోగిస్తున్నారు
తినడానికీ మనడానికీ
లేవన్నారు కాబోలు!!
ప్రబల అస్థిపంజరాలు
ప్రళయ తాండవం చేస్తుంటే
ప్రపంచ స్మశానం నుంచి
స్వర్గ లోకానికి బాటవేస్తున్నారు!...
అయినా వారంతా విశ్వామిత్రులు!!
విశ్వామిత్రుడు త్రిశంకు స్వర్గం నిర్మించాడు.
కరుణ కంఠంవింటే తపోభంగం—
(కరుణ మేసక కాకపోయినా)—
కరుణ కురిస్తే పంచాగ్నులు
చల్లారుతాయని భయం!
కరుణ తెక్కలు విదిపితే
ఊర్ధ్వదృష్టి చెదిరిపోతుంది! ఇంకా నయం!!
కరుణని తరిమివేశారు!
కరుణా! కరుణా!! కరుణా!!!
దశావతారాల్లో మొదటిది సాధించారు!
గగనయానంలో యక్షులూ గంధర్వులూ అయ్యారు
చంద్రాధిపత్యానికీ, ఇంద్రాధిపత్యానికీ
జైత్రయాత్ర సాగిస్తున్నారు—
భూలోక దరిద్రమానవుల
పొట్టలుచీల్చే – ప్రేగులు పిండే
ఈ కలికాలంలో – ఆకలికాలంలో
ప్రస్తుతప్రపంచ ప్రళయానికి అనంతరం
ప్రజ్వల భవిష్యత్తు ఊహిస్తున్నారు వారు!...
వర్తమానానికి వెనుకా, ముందూ
నంతెన కడుతున్నారు వారు!...
కరుణలేనిచే
నరుడికి అస్తిత్వం లేదు—
కానీ నరుడికి
కరుణమాత్రం నాస్తి—
కరుణ లేనిదే—కాంతి లేదు

వితండవాది

పెనుమత్స మహాయోగిని - నిర్వికల్ప సమాధి

అతీత చైతన్య శక్తి కలదనడం భ్రమ

సమాధ్యవస్థనుంచి మానవుడు ఒకగొప్ప తేజస్సు పొందుననియు, ఆ తేజస్సు చైతన్యస్థితికంటె, అచైతన్య స్థితి కంటె భిన్నమై గొప్పదైన అతీత చైతన్యస్థితియనియు మన అధ్యాత్మికవాదుల నమ్మకము. ఇది కేవలము భ్రమయనియు ఈ సమాధ్యవస్థ ఒక అసహజ మానసిక స్థితియనియు ఇటీవలనే పెనుమత్స మహాయోగినియైన సీతామ్మవారినిచూచి నచ్చిన డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావుగారు వ్రాస్తున్నారు.

సమాధ్యవస్థఅనగా అదియొకమానసిక అస్వభావస్థితి. దీనిని అనైచ్ఛికశ్రద్ధ (Involuntary attention) అని ఆదునికి శాస్త్రజ్ఞులు నిర్వచించియున్నారు. అనగాశరీరము, మనస్సు వశమునందుండదు. విజ్ఞానము, భావమూ సాధారణస్థితియందేయుండవచ్చును. కాని అవి మనస్సు వశము నుండి తప్పిపోవును. ఇచ్ఛ (Will) పూర్తిగా లోపించును.

సమాధ్యవస్థ ఎట్లుకలుగును?

సూచన వలన ఒక అభిప్రాయము మనస్సున గాఢముగా నాటబడును. ఒకసారి స్థిరముగా ఒక అభిప్రాయము నాటబడిన తరువాత, దానిని వెకలించుట అసాధ్యము. ఇదియే సమాధ్యవస్థ.

సూచన అనగా ఏమి?

ఒక ప్రామాణిక వ్యక్తి వక్కాణించిన భావనయొక్క ఉచితానుచితములను సహేతుకముగా నరయక, మనము ఆ విషయమును నమ్మినపుడు సూచన యందుము. మనస్సు, అలసినప్పుడు, అస్వాభావిక స్థితియందున్నప్పుడు సూచనగావచ్చిన యేఅసందర్భ విషయమునైనను స్వీకరించును. అది అసంభవమైనను,అసందర్భమైనను, అనావశ్యకమైనను అలాంటి మానసికస్థితిలో వ్యక్తి (భోక్త) దానిని విశ్వాసముగా స్వీకరించి శిరసావహించును.

సూచితస్థితి (Suggestibility) ఈ క్రింది పరిస్థితులలో ఎక్కువగా నుండును.

1. భోక్తకు అంటే – ఆలాంటి మానసిక స్థితిలో వ్యక్తికి ఎక్కువ జ్ఞాన వికాసములేని యపుడు, విద్యా విహీనుడైనప్పుడు సూచితగు విషయముగురించి నిశ్చితాభిప్రాయము లేని యప్పుడు.

2. అనస్కారకము, జన్ని, హిస్టీరియా మున్నగు దుర్మలినయందు, శరీరమునకు విశ్రాంతిలేక అలసినప్పుడు, నిద్రపోవుచున్నప్పుడు.

3. ఆత్మ విశ్వాసములేక భోక్త ఏ అభిప్రాయమునైనను అతిశీఘ్రముగా స్వీకరించు స్వభావముగలవాడైనప్పుడు.

4: కర్త (ఉపదేశకుడు) మిక్కిలి గౌరవ ప్రతిష్టలు కలిగి ఆకర్షణ శక్తి గల వాడగునప్పుడు.

పై పరిస్థితులయందు సూచనకు భోక్త ఎక్కువగా వశుడగును. సూచన మాటలతోనేగాక సంజ్ఞలలోనైన కలుగ వచ్చును. స్పష్టమగు ఆజ్ఞ ప్రాయములు కలిగి అంధవిశ్వాసములు నమ్మక అనంతమైన జ్ఞానము, ఆత్మ విశ్వాసము కలిగి కర్తచేయు సూచనల ఖండించి విపర్యింపగల హేతువాది భోక్తగా నుపయోగపడడు.

కుందేటికి కొమ్ము కలదనియు, ఇసుకనుండితైలము తీయవచ్చుననియు సూచించబడినవను కొందము. జ్ఞాని స్పష్టమైన అభిప్రాయములుకలవాడు, విద్యావేత్త వీటి నంగీకరింపడు. విద్యా విహీనుడు, మనోవికాసములేని చిన్న పిల్లవాడు, నిద్రపోవువాడు, ప్రపంచ జ్ఞానములేనివాడు, అవివేకి నమ్మును. ఇట్టివారు ఎట్టి అవివేకపు సూచనలనైనను స్వీకరింతురు.

ఈ అభిప్రాయములను సామాన్యుడెవడైనను వెలిబుచ్చిన సాధారణముగా నమ్మరు. గౌరవ ప్రతిష్టగల ఒక గొప్పవ్యక్తియేత్తగాని, ఒక గొప్ప గ్రంథ ప్రవక్తగాని, విశ్వవిద్యాలయము నందలి ఆచార్యుడు గాని ఈ విషయమును వక్కాణించినప్పుడు నమ్ముదురు. ఇట్లు నమ్ముటకు కారణము కర్తయొక్క గౌరవ ప్రతిష్టలే! మనకెవరియందు గౌరవముండునో వారిని నమ్ముదుము. ఇట్టి సూచనను మాన్య సూచన యందుము.

మనస్సు సూచితస్థితియందు లేనప్పుడు యెంత గొప్పమాన్య సూచనయైనను సఫలీకృతముగాదు. అహంభావము కలిగినప్పుడు మనస్సు సామాన్యముగా సూచితస్థితియందుండదు. కర్త తనంటే తక్కువవాడైనచో అహంభావముకలవాడు కర్తచేయు ప్రబోధము భోక్త మనస్సున చొరబడదు. కర్త తనకంటే గొప్పవాడను అభిప్రాయము కలిగినప్పుడే భోక్తయొక్క మనస్సు సూచితస్థితియందుండును. భోక్త కర్తచేష్టల ననుకరించును. సమాధ్యవస్థయందు అనుకరింపబడు చేష్టలు అభిప్రాయ నిత చేష్టలు. అందుచే సూచనయేగాక అనుకరణ కూడ సమాధ్యవస్థకు ఒక కారణము.

ఇక మనము మహాయోగినినిగూర్చి విచారింతము. ఈమెకు తొలినిండు నవ్వనపు పొంగులురకలుపెట్టు సమయమున పతివియోగ దుఃఖము సంభవించినది. అందుచే మనసు వికలమై శరీరము అవైచ్ఛిక శ్రద్ధలోనికి ప్రవేశించినది. తర్వాత కొంతకాలమునకు గురూపదేశము కల్గుటచే, అస్వభావిక స్థితియందున్న ఆమె మనసు సూచనగా వచ్చిన గురూపదేశమును స్వీకరించి శిరసావహించినది. అందుచే ఆమె శరీరావయములు ఆమె మనస్సు వశము తప్పిపోయినవి. అంతర్ద్రవ గ్రంథులు బహిర్ద్రవ గ్రంథులు పనిచేయకపోవుటచే ఆమెకు ఆకలి దప్పులు పూర్తిగా నశించినవి. భోజనము లేకపోవుటచే మల విసర్జన, నీరు త్రాగక పోవుటచే మూత్ర విసర్జన లేవు. అన్నపానాదులు లేకపోవుటచే శరీరము నందలి చయాపచయ క్రియ స్తంభించిపోయినది. జీవ సమాధిలోనున్న గొంగళి పురుగు, మండూకములవలె ఈమె శల్యగత జీవియై బ్రతుకుచున్నది.

దీనిని మన ఆధ్యాత్మికవాదులు అతీత మానవ శక్తిగా వర్ణించిరి. నేను ముమ్మిడివరము బాలయోగిని గురించి పరిశోధన చేసితిని. ఒక గ్రంథకర్త అతనిని మహాజ్ఞానిగాను, గొప్ప తేజోవంతునిగాను సృష్టించినాడు అతనియందు మహాజ్ఞానముగాని, గొప్పతేజస్సుగాని నాకు గోచరించలేదు సరిగదా, అతడు అంతర్ద్రవ గ్రంథుల జబ్బుతో బాధపడుచున్నాడని నేను నిర్ధారణచేసి యున్నాను. ఈ విషయము "సంఘము" అను పత్రికయందు వ్యాసము వ్రాసి ప్రచురించితిని. దానికి విపర్యగాని, ఆధ్యాత్మికవాదుల ఖండనగాని జరిగియుండలేదు. ప్రతిశివరాత్రి నాడు అతనికి పూజా పురస్కారములు జరుగును. కొన్ని లక్షలప్రజలు దర్శనార్థం వెళ్లుచుండెడివారు. నేడు ఆ బాలయోగి విషయము మోసమని గ్రహించి ప్రజలెవ్వరూ పోవుటలేదు.

ఆధ్యాత్మిక విషయములు

మహాయోగిని దేవలోక విష్ణులోకములను సందర్శించినట్లు, సప్తర్షిదేవతలను, విఘ్నేశ్వరుని, హనుమంతుని, సప్త మహర్షులను, శ్రీ కృష్ణుని, యశోదను, రుక్మిణిని, సత్యభామను చూచినట్లు ఆమె గ్రంథమైన "సత్యజ్ఞానయోగ సాధన మోక్ష గ్రంథము" నందు చెప్పబడినది.

మరణించిన సప్త మహర్షులను, యాదవ ప్రళయమున నిర్యాణము చెందిన శ్రీ కృష్ణుని, యశోదను, సత్యభామను, రుక్మిణిని చూచుట మొదలగు అలౌకిక విషయములను వివేకవంతుడును, శాస్త్ర పరిజ్ఞానియూనైన వాడెవడునూ నమ్మడు. భావోద్రేకములు భ్రాంతి జనకములు. భయ భ్రాంతుడు త్రాటిని చూచి పాముగా భ్రమనొందును. (రజ్జుసర్పభ్రాంతి). ఒకనికి కనపడిన నన్న సత్యము వేరొకనికి కనపడవలయును. అట్లు కనపడనిచో అది భ్రమయేగాని ప్రమకాజాలదు. సన్నిపాత రోగికి యముడు వచ్చినట్లు యమభటులు పాశము వేసి తనను లాగుచున్నట్లు అనేక అనుభూతులు కల్గును. అవి ఆరోగ్యముగనున్న వారికి కనపడవు. అంత మాత్రముచే సత్యము అని ఎట్లు నమ్మగలము?

జ్ఞానేంద్రియముల రోగములయందును, కొన్ని విషపదార్థములు సేవించుటవలనను, నిద్రయందును, మనస్సు అసాధారణ పరిస్థితులలో నున్నప్పుడును, విపరీతములైన అనుభవములు కలుగును. దృష్టికేంద్రము ఉద్రిక్తమై ప్రకోపింపబడినచో పెద్ద జ్యోతిర్మండలము కనబడును. దానిని దివ్యశక్తి యనియు, అతీత మానవశక్తి యనియు విశ్వసించి పూజించుట మిక్కిలి భ్రమ ప్రమాదాత్మకము. అట్లే ఈ మహాయోగినికి కూడ మనస్సు అస్వభావస్థితి యందుండుటచే అనేక అనిత్యములు గోచరింపవచ్చును. అంతమాత్రముచే మనము ఆమెను పూజించుట కేవలం అవివేకము.

శరీర ధర్మశాస్త్రవేత్తలు సమాధ్యవస్థలో నున్న వారి మస్తిష్కముల (మెగతా రవ వేవీలో)

కవి లేడు—కవిత అసలే లేదు—
కరుణలేని మనిషి మనిషికాడన్నాడని
కవిని మనిషివి కానన్నారు కొందఱు
నరులంతా మనిషివికావు పొమ్మని
తరిమివేశారొక కవిని చరిత్రలో!!
తన కాళ్ళక్రింద పడి నలిగే
దయనీయ, రమణీయ సుమాల దళాలు
క్షణకాలం హృదయానికి హత్తుకొని
కన్నీటి కార్చలేక పోయాడు మానవుడు!
కవినీ, కరుణనీ తరిమివేశాడు
మానవుడు!.....అందుకే
కరుణకోసం తపిస్తూ—
కరుణ నన్వేషిస్తూ—
అస్థిపంజరాలు తరలిపోతున్నాయి—
నేనూ కదలిపోతున్నాను—

వంగల పార్థసారథి ఆచార్య.